
# నవభూమి

## జిల్లా అనుబంధం

12 మార్చి ,2025 బుధవారం పేజిలు:8

www.epaper.navabhoomi.in



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి
# గ్రీన్ ఛానల్‌లో నిధుల విడుదల

2

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- కుటుంబ అభివృద్ధికి పునాదిలాగా సొంతిల్లు పని చేస్తుంది
- 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల
- రాబోయే నాలుగేళ్లల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం నవభూమి బ్యూరో , మార్చి 11:** ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, వైరా మండలం పుణ్యపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు అదనపు ఇండ్లు మంజూరు సైతం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదలకు 4 విడతల్లో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో సొంత ఇండ్లు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని జనవరి 26న రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పుణ్యపురం గ్రామంలో 5 కోట్ల 50 లక్షల రూపాయల ఖర్చుతో 108 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసుకొని, నేడు నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించామని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని మంత్రి తెలిపారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 21 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. మార్చి చివరి నాటికి రైతులందరికీ తప్పనిసరిగా రైతు భరోసా నిధులు అందుతాయని మంత్రి తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని మంత్రి గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల మతాలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ధరణి రద్దు చేసి భూ భారతి చట్టం తీసుకొని వచ్చామని, 11 వేల 600 కోట్లతో 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణం చేపడుతున్నామని, మన వైరా నియోజకవర్గంలో కూడా 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో పిల్లల కోసం పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.

గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల శ్రేయస్సు కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు స్థానికంగా ఇసుక తెచ్చుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పెట్టుబడి పెట్టలేని వారికి మహిళ సంఘాల ద్వారా సాధారణ వడ్డీకి లక్ష రూపాయల రుణం ఇప్పించేందుకు కలెక్టర్ తీసుకున్న చర్యలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# మణుగూరుకు రూ.200 కోట్లు

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు



**మణుగూరు మార్చి 11 నవభూమి ప్రతినిధి:** మణుగూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కొరకు 200 కోట్ల రూపాయలతో సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం కొరకు ఏర్పాటు చేయటానికి అనుమతి లభించిందని, ఈ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లతో నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు వసతులతో కూడిన అధునాతన టెక్నాలజీతో విద్యాబోధన ఉంటుందని, అన్ని వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలకు ఈ పాఠశాలలో అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యా బోధన సౌకర్యం విద్యార్థులకు ఉంటుందని, అన్ని వసతులతో కూడిన విద్యార్థులకు హాస్టల్, విద్యను బోధించే విధంగా ఉపాధ్యాయులందరికీ వసతులతో కూడిన వసతి గృహాలు నిర్మిస్తామని, ఈ ఇంటిగ్రేడ్ పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానంతో అధునాతన టెక్నాలజీ ల్యాబ్స్ కంప్యూటర్స్ తదితర సంబంధిత అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాల నిర్మాణం జరుగుతుందని, ప్రపంచంతో పోటీపడే విధంగా విద్య అందించే రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని, విద్యలో ప్రపంచంలోనే టాప్ వన్ లో నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయమని, మన నియోజకవర్గంలో ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం అన్ని వర్గాలకు శుభసూచకమని, నాకు ఎంతో ఆనందంగా ఉందని, దీనికంటే ముందు అమ్మ ఆదర్శ పాఠశాలకు 1100 కోట్లు వెచ్చించి అన్ని సౌకర్యాలు కల్పించామని, తరగతి గదుల్లో కలర్స్ తో కూడిన బొమ్మలు టాయిలెట్స్, తాగడానికి డ్రింకింగ్ వాటర్ తదితర మౌలిక వసతులతో కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి ది అని ఆయన తెలిపారు. ఇంకా ఈ నియోజకవర్గంలో ఏమి అవసరమో అన్నింటిని తీసుకొచ్చే బాధ్యత నా మీద ఉందని, సీతారామ ప్రాజెక్టు ద్వారా బూర్గంపాడు మండలంలో దొమ్మల వాగు చెరువు కింద వెయ్యి ఎకరాలకి మోటార్ల ద్వారా నీరందించిన ఘనత మంత్రి తుమ్మల ద్వారా నాకు దక్కిందని, ఈ సీతారామ ప్రాజెక్టు వల్ల దుర్గంపాడు మండలంలో రెండో పంట 1000 ఎకరాల ఆయకట్టును కాపాడిన తృప్తి నాకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సీతారాం ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు నీరు అందించే విషయం పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియపరచి అశ్వాపురం మొండికుంట గ్రామాలకు సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, టౌన్ ప్రెసిడెంట్ శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొగ్గు, క్రిటికల్ మినరల్స్
# మైనింగ్‌లో పరస్పర సహకారం

5

- ఎన్ఎండీసీ - సింగరేణి నిర్ణయం



**కొత్తగూడెం మార్చి 11 నవభూమి ప్రతినిధి:** బొగ్గు రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి దేశ అవసరాల దృష్ట్యా క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లోకి అడుగు పెట్టాలని కృత నిశ్చయంతో ఉందని, ఈ నేపథ్యంలో గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ( ఎన్ ఎం డీ సీ) తో కలిసి నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఎన్ ఎం డీ సీ సీఎండీ అమితావ ముఖర్జీ, ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విదేశాల్లో క్రిటికల్ మినరల్స్, ఇతర ఖనిజాల మైనింగ్ లో అపార అనుభవం ఉన్న ఎన్ ఎం డీ సీ సహకారం తమకు ఎంతగానో దోహదపడుతుందని సీఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు

# కల్లూరు హిందూ శక్తి సేన అధ్యక్షులుగా నరేష్

### అభినందించిన హిందువులు



**కల్లూరు, నవభూమి, మార్చి11:** కల్లూరు మండల అంతర్జాతీయ హిందూ శక్తి సేన, అధ్యక్షులుగా కల్లూరుకు చెందిన చెవుల నరేష్ ఎన్నికయ్యారు. జాతీయ ఉపాధ్యక్షులు, దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జి, మద్దిశెట్టి సామేలు మంగళవారం నరేష్ ని నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మోరక్షతి, రక్షితం. భారతదేశాన్ని అఖండ హిందూ రాష్ట్రాలుగా తీర్చిదిద్దేందుకు, దేవాలయల అభివృద్ధికి,ఆశ్రమలను అభివృద్ధి చేసేందుకు, హిందూ సమాజం కొరకు పనిచేస్తూ సేవలు అందిస్తున్న వారికి అండగా ఉంటూ సరికొత్త భవిష్యత్ నెలకొలపాలని సూచించారు బాధ్యతలు చేపట్టిన నరేష్ మాట్లాడుతూ, నాపై విశ్వాసంతో భాద్యతను అప్పగించినందుకు, అంతర్జాతీయ హిందూ శక్తి సేన అధ్యక్షులు, పండిత్ మనోజ్ కుమార్ శుక్ల కి, ఉపాధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందూ దేవాలయాల పరిరక్షణ, హిందూ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా, హిందూ సమాజానికి సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు, రుణపడి ఉంటానని, శక్తి వంచన లేకుండా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. నరేష్ ను కల్లూరు మండల హిందూ సమాజం ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందించారు.

## గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**రామగిరి మార్చి 11 నవభూమి:** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

### ■ ఎమ్మెల్యే డాక్టర్ రాగమయికి వినతిపత్రం

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 11 :** టియుసిఐ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని మంగళవారం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ డాక్టర్ నాగమణి తో మాట్లాడుతూ సింగరేణిలో 11 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. సింగరేణిలో ఒక పర్మినెంట్ కార్మికుడుకు ఇచ్చే జీతంతో పదిమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. సింగరేణిలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పలు రకాల విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ కార్మికులకు తక్కువ జీతాలు ఇవ్వడం వల్లనే సింగరేణి లాభాలు వస్తున్నాయన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు పచ్చడి మెతుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుటుంబం, ఒకేగమ్యం, ఒకే లక్ష్యం అంటూ పెద్ద పెద్ద నినాదాలు ఇస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల విషయంలో పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో



ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు కార్మికులకు 30% ఫిట్మెంట్ ఇచ్చిందన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఇది వర్తింప చేయలేదన్నారు.

ఎన్నికల ముందు రేవంత్ రెడ్డ కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచుతానని మేనిఫెస్టోలో పెట్టారన్నారు. 15 నెలలు దాటిన కార్మికుల వేతనాలు పెంచకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఈనెల 12 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో కార్మికుల జీతాలు పెంచే విధంగా కోల్ బెల్ట్ లో ఉన్న ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు చేశారు.

# హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గించకుండా చూడాలి

### ■ భద్రాచలం ఎమ్మెల్యేకు సిఐటియు వినతి

**భద్రాచలం మార్చి 11 నవభూమి ప్రతినిధి:** హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే విధంగా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి తోటి మాట్లాడి సమస్యనుపరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి విజ్ఞప్తి చేశారు .ఈ మేరకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం ప్రస్తుతం వస్తున్న జీతాలను చెల్లించాలని అందుకు అనుగుణంగా ట్రెజరీ అధికారులకు ఆర్థిక శాఖ నుంచి ఆదేశాలు ఇప్పించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడాలని కోరారు. జీవో నెంబర్ 64 అమలు చేయటం వలన డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు 26,000. నుండి 11700 కు తగ్గిపోతున్నాయని అందుకోసం జీవో 64న రద్దు చేసే విధంగా ముఖ్యమంత్రికి లేఖ రాయాలని ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం యధావిధిగా జీతాలు చెల్లించాలని, జీతాలు తగ్గించే జీవో 64 ను రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా 12వ తేదీ నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆరు నెలలుగా జీతాలు లేవని వస్తున్న జీతాలను తగ్గిస్తున్నారని కార్మికులు తీవ్ర మానసిక



ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారని సిఐటియు నేతలు ఎమ్మెల్యేకు వివరించారు. మూడు నెలలుగా ప్రభుత్వానికి అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని పేర్కొన్నారు. జీతాలు తగ్గిస్తే మార్చి 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యేకి స్పష్టం చేశారు. సమ్మె జరిగితే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని కాబట్టి ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని ప్రభుత్వానికి సమస్య తీవ్రతను తెలియజేసి జీతాలు తగ్గించకుండా చర్యలు తీసుకోవాలని, ట్రెజరీలో పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం క్లియర్ చేయించాలని వినతి పత్రంలో సిఐటియు నాయకులు కోరారు. ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో తో పాటు గిరిజన హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్‌లో నిధుల విడుదల

**(1 వ పేజీ తరువాయి)** కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇండ్ల గురించి మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కేవలం ఒక ఇంటిగా కాకుండా కుటుంబం ఆశలు దీనిపై ఉంటాయని గుర్తుంచుకొని పని చేయాలని మంత్రి ఆదేశించారని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే కుటుంబ అభివృద్ధికి పునాదిలా పని చేస్తుందని, పిల్లల చదువు, మహిళల ఆర్థిక స్థిరత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు. మన సొంత ఇండ్లు నిర్మించుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటామో, అంతే జాగ్రత్తగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. గత 2 నెలల నుంచి లబ్దిదారులకు, మేస్త్రీలకు పలు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శిక్షణ కార్యక్రమాలు అందించామని, ప్రభుత్వం అందించిన నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ నాణ్యమైన ఇండ్లను నిర్మించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో మనకు ఇచ్చిన లక్ష్యం మేరకు 3 వేల ఇండ్ల మార్కింగ్ పూర్తి చేశామని, ప్రతి లబ్దిదారుడు , మేస్త్రీతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వాడుకుంటూ సొంతింటి కలను నిజం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో లివైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూలి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు సొంత ఇల్లు అందిస్తున్నామని అన్నారు. ప్రజలు ఇచ్చిన శక్తితో సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు వైరా మండలంలో ఈశాన్యం వైపు ఉన్న పుణ్యపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకున్నామని తెలిపారు. పుణ్యపురం గ్రామంలో దాదాపు 108 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. కోటి 70 లక్షల రూపాయలతో సిరిపురం నుంచి పుణ్యవరం వరకు రోడ్డు మంజూరు చేసామని, అదేవిధంగా గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతు భరోసా క్రింద గ్రామంలో 511 మంది రైతులకు అధికారులు 66 లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు అందించామని అన్నారు. మన గ్రామంలో 149 మంది రైతులకు కోటి 34 లక్షల వరకు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు పుణ్యపురం గ్రామస్తులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌసింగ్ పిడి బి. శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వైరా మండల తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.













## స్నేహితుని కుటుంబానికి 30 వేలు అందజేత



**ఏన్కూరు, నవభూమి,మార్చి 11:** ఆపదలో ఉన్నతోటి స్నేహితుడి కుటుంబానికి మంగళవారం 30 వేలు ఆర్థిక సహాయాన్ని చిన్ననాటి స్నేహితులు అందించి తమ సహృదయాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని టీఎల్ పేట గ్రామానికి చెందిన తాళ్లూరి శ్రీనివాస్ కూతురు మణితేజ బ్రెయిన్ స్ట్రోక్తో గత కొన్ని రోజుల క్రితం చనిపోయింది. కష్టాలలో ఉన్న తన స్నేహితుడిని ఆదుకునేందుకు 1991, 92 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తోటి మిత్రులు ముందుకు వచ్చారు. వారంతా కలిసి 30 వేల రూపాయలు, బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గూండా బాబు, కొంగర చంద్రయ్య, వరదబోయినబాబు, నెమ్మికంటి శ్రీను పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ డిజిటల్ పేమెంట్ లావాదేవీలను కొనసాగించాలి, ఆర్.బి.ఐ ఏజీఎం రాధిక




**ఏన్కూరు, నవభూమి, మార్చి 11:** సమాజంలోని ప్రతి ఒక్కరూ డిజిటల్ పేమెంట్ల ద్వారానే లావాదేవీలు కొనసాగించాలని ఆర్బిఐ ఏజీ ఎం (ముంబాయి) రాధిక భరత్ అన్నారు. మంగళవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులకు డిజిటల్ పేమెంట్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ ద్వారా డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. సంపాదనతో పాటు పొదుపు కూడా ముఖ్యమేనన్నారు. పొదుపు ద్వారా మహిళలు శక్తివంతులుగా తయారు కావాలన్నారు. ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను ప్రభుత్వ రంగ సంస్థల్లో తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. డిజిటల్ సేవలను వినియోగిస్తూనే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యాశకు పోయి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ సి నోడల్ అధికారి సునీల్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శోభన్ బాబు, ఏపీఎం వెంకట రామారావు, ఫీల్డ్ ఆఫీసర్లు సుమంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కసర బోయిన కొమరయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన -బిల్లా సుధీర్ రెడ్డి

**రాయపర్తి మార్చి 11 (నవభూమి)-** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరబోయిన రాజయ్య తండ్రి కాసరబోయిన కొమ్మురయ్య ఆనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి,పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,తౌడిశెట్టి రామారావు మాజీ వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్బిరాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల నాయకులు:- గారే బిక్షపతి,చెందు లింగయ్య,పోగులకొండ వేణు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రిలో నీరు పారిన తర్వాతే ఖమ్మం జిల్లాకు సీతారామ నీళ్లు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి ఇచ్చిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకుపోవాలి
- జిల్లాకి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




**భద్రాచలం మార్చి 11 నవభూమి ప్రతినిధి:** సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు, నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మచ్చ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకుపోవడం నికి తాము వ్యతిరేకం కాదు అని అన్నారు . కానీ భద్రాద్రి జిల్లాకు అన్యాయం చేసి ఖమ్మం జిల్లాకు నీళ్ళు తీసుకెళ్తాము అంటే చూస్తూ ఊరికినేది లేదు అని హెచ్చరించారు. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు, సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువు, ములకలపల్లి మండలం పూసుగూడెం లిఫ్ట్ ద్వారా ఆ మండలంలో ఉన్న చెరువులు వాగులు, చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి, జూలూరుపాడు దమ్మపేట, అశ్వరావుపేట మండలాలలో అన్ని చెరువులు మరియు బూర్గంపాడు మండలం దోమల వాగు వంటి చెరువులు నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకువెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం దగ్గర కడుతున్న సీతారామ ప్రాజెక్టు పూర్తికాకుండానే కాలువలకు నీళ్లు విడుదల చేసినట్టుగా అధికారులు మంత్రులు చెబుతున్నారని మరి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు . ప్రాజెక్టు పూర్తి కాకుండా ఇప్పుడు కాల్వల్లో నిల్వ ఉన్న నీళ్లను విడుదల చేసి ప్రాజెక్టు పూర్తి అయినట్టుగా కాలువలకు నీళ్లు ఇచ్చి రైతులని ఆదుకుంటున్నట్టుగా ప్రభుత్వం రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నదని వాస్తవ విషయాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న నీటి వనరులను సరిగా సద్వినియోగం చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. వాస్తవంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందని, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం. నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర సాగిందని తద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు సమానంగా ఇవ్వాలనే సదు ఉద్దేశంతో ఆనాడు యాత్ర సాగిందని అన్నారు. ఆనాడు ఉన్నటువంటి డిజైన్లను అన్నిటిని మార్చి కొన్ని ప్రాంతాలకు అన్యాయం చేసి కొన్ని ప్రాంతాలకు మేలు చేయాలని ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం లోని మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. టేకులపల్లి మండలం, ఇల్లందు మండలం లోని రోల్లపాడు, బయ్యారం పెద్ద చెరువు ఇట్లాంటి వాటికి నీళ్లు తీసుకువెళ్లేటటువంటి ప్రతిపాదనలు ఆనాడు ఉన్నాయని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. ఇప్పటికైనా మంత్రులు ప్రభుత్వం ప్రాంతాల మధ్యన వైరుధ్యం పెట్టవద్దని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులందరికీ మేలు చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు అనుభవ నైపుణ్యాన్ని ఉపయోగించి ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకు వెళుతున్నారని, మరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అయితే ఖమ్మం జిల్లా వాళ్లను సంతృప్తి పరచాలని తుమ్మల. ఆరాటం ప్రజలకు వివరించాలని కోరారు. చిత్తశుద్ధితోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులలో సీతారామ ప్రాజెక్టు నీళ్లను నింపి తర్వాతనే ఖమ్మం జిల్లా వాసులకు నీళ్లు ఇవ్వాలని ఆ రకమైనటువంటి చర్యలు తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదు అని అన్నారు

ప్రాంతాల మధ్యన వైరుధ్యం పెట్టే ఎత్తుగడలు మానియాలని ప్రజలకు వాస్తవ విషయాలు వివరించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు కుంటలు నింపిన తర్వాతనే నీళ్లు తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇవ్వాలని లేని పక్షంలో రైతాంగాన్ని ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమానికి సిద్ధం అవుతుందని ఆయన హెచ్చరించారు.

ఈ నీళ్ల వివాదం విషయంలో రైతులు సరైన రీతిలో ఆలోచించి వాస్తవ విషయాలు అర్థం చేసుకొని ప్రభుత్వం అధికారులు మంత్రులు చేస్తున్నటువంటి ప్రయత్నాలను సక్రమంగా ఉన్నాయా లేదని తెలుసుకోవాలని కోరారు . నీళ్లు మొత్తం వెళ్లి నా తర్వాత జిల్లాకు అన్యాయం జరిగిన తర్వాత బాధపడితే ఉపయోగం లేదని వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి తమ జిల్లాలోని రైతాంగానికి మేలు చేసే విధంగా రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని అందుకు సిపిఎం పార్టీ సంపూర్ణమైన మద్దతును సంఘీభావాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా తెలియజేస్తుందని ఆ రకమైన పోరాటాలకు రైతాంగం సిద్ధం కావాలని కోరారు. భద్రాచలం పట్టణానికి ప్రభుత్వం తుమ్మల నాగేశ్వరరావు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బట్టి విక్రమార్క. అనేక హామీలు ఇచ్చి ఒకటి కూడా అమలు జరపలేదని విమర్శించారు కరకట్ట విషయంలో తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నారు భద్రాచలం పట్టణంలోని స్థానిక సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,పి సంతోష్ కుమార్,డి లక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ లీలావతి, జీవనజ్యోతి, కే రమేష్, అజయ్ కుమార్, భూపేంద్రా, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఘోర అవమానం

- విగ్రహాన్ని తొలగించిన వారిని చట్టపరంగా శిక్షించాలి
- మహాత్మా గాంధీ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠ చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

**అశ్వాపురం మార్చి 11 నవభూమి:** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఘోర అవమానం

పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహాన్ని తీసివేసి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఓ మూలకి పడవేసిన గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాన్ని తొలగించిన వారిని చట్ట పరంగా శిక్షించాలని, మహాత్మా గాంధీ విగ్రహాన్ని పున ప్రతిష్ట చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, కళ్లెం ఇంద్రారెడ్డి, నెల్లిపాక సాకార సంఘ అధ్యక్షుడు తుక్కని మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,



సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కమటం వెంకటేశ్వరరావు, టి జె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కర్ణాకర్ రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షుడు సుర కంటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండ బత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మారోజు కృష్ణమాచారి, రామిడి సాంబిరెడ్డి, పశువుల వెంకటేష్,ఆర్యవైశ్య సంఘం గ్రామ నాయకుడు కాకర్ల రామారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన



**అశ్వాపురం మార్చి 11 నవభూమి:** అశ్వాపురం మండలం టేకుల చెరువు గ్రామ పంచాయతీ కుర్వపల్లి కొత్తూరు గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో సొందే సావిత్రమ్మ సొంత స్థలంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట వరంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచిస్తుందని, ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**గుండాల మార్చి 11 నవభూమి:** వాసవి క్లబ్ గ్రూపు గ్రీన్ ఫీల్డ్స్ గుండాల 2025- 2026 సంవత్సరపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం పదవీ బాధ్యతల స్వీకరణ మంగళవారం జరిగింది. నూతన అధ్యక్షుడిగా మానాల శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మానాల ఉపేందర్, ట్రెజరర్ గా గౌరిశెట్టి శరత్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము సీనియర్ నాయకులు మానాల నారాయణమూర్తి చేతుల మీదుగా నూతన అధ్యక్షుడికి బ్యానర్, ప్రెసిడెంట్ కాలారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వర్లు, గుండాల మండలంలోని రాజకీయ పార్టీ నాయకులు, సేవా సంఘాలు అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభావంగా తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది

**వికారాబాద్ జిల్లా మార్చ్ 11 (నవభూమి) ప్రతినిధి-** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఏ పల్లి గ్రామ పరిసరాల్లో ఎల్లమ్మ తోటలో తోట ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ట కార్యక్రమం గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కిసాన్ సెల్ అధ్యక్షులు భక్తులు హాజరయ్యారు

# పాల్వంచ మండలంలో వనమా రాఘువ విస్తృత పర్యటన.. పలు కుటుంబాలకు పరామర్శ



**పాల్వంచ మార్చి 11 నవభూమి ప్రతినిధి:** పాల్వంచం మండలంలో మంగళవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్ రావు విస్తృతంగా పర్యటించి, పలువురి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాల్వంచం మండలంలోని మొండికట్ట గ్రామంలో వనమా కుటుంబానికి ఎంతో ఆత్మీయుడు పాల్వంచ సొసైటీ మెంబర్ చిల్ల వెంకన్న ఇటీవల ఆకస్మికంగా మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అన్నం ప్రభాకర్, ఆంజనేయులు, వేముల చిన్న ఎల్లయ్య, బండారు వేణు, చిన్నం రమేష్, గుండ్రాతి మోహన్ రావు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు. కోడిపుంజుల వాగు గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సాదు నాయక్ గృహాన్ని సందర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాల్వంచ సీతారాంపట్నం గ్రామానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నామ మల్లయ్య కుమారుడు, బి ఆర్ ఎస్ యువజన నాయకులు నామా నవీన్ తండ్రి, నామ వెంకటేశ్వర్లు అనారోగ్యం చెందడంతో వారి కుటుంబాన్ని సందర్శించి, వారికి ధైర్యాన్ని వనమా రాఘవ కల్పించారు. అదేవిదంగా పాల్వంచ మండలంలోని



దంతెల బోరు గ్రామంలో సీనియర్ నాయకులు పోలే బోయిన కన్నయ్య, పోలే బోయిన ముత్తయ్య, పోలె బోయిన మల్లయ్య, మాజీ ఎంపీటీసీ పోలే బోయిన వీర్రాజు కుటుంబాన్ని సందర్శించి వారి యోగక్షేమాలను వనమా రాఘవ అడిగి తెలుసు కున్నారు. దంతెల బోరు గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు గంజి రంగారావు, నాగమణి దంపతుల కుమారుడు గంజి వినయ్ పెళ్లి సందర్భంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ మండలంలోని బంద్రుగొండ గ్రామానికి చెందిన నిమ్మల ప్రసాదు ఇటీవల కరెంట్ షాక్ తో ఆకస్మికంగా చనిపోయిన సందర్భంగా వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వనమా రాఘవ వెంట, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనగాల బాలకృష్ణ, డిష్ నాయుడు, బి ఆర్ ఎస్ పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, పాల్వంచ మాజీ ఎంపీపీ మడివి సరస్వతి, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బి ఆర్ ఎస్ పాల్వంచ సెక్రటరీ నారకట్ల శేఖర్, మాజీ ఎంపీటీసీ వీర్రాజు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# అంగన్వాడి కేంద్రాలకు ఒక్కపూట బడులు అమలుచేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి,
- అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ



**పాల్వంచ మార్చి 11 నవభూమి ప్రతినిధి:** అంగన్వాడి కేంద్రాలకు ఒక్కపూట బడులు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం ఐసిడిఎస్ డి డబ్ల్యూ ఓ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం అంగన్వాడీ కేంద్రాలకు అతి తక్కువ చిన్న వయసున్న పిల్లలు ఉంటారని, పైగా అంగన్వాడీ కేంద్రంలో ఎటువంటి మౌలిక వసతులు లేవు, కరెంటు సౌకర్యం లేదు, ఫ్యాన్లు లేవు, ఈ నేపథ్యంలో పిల్లలు ఎండల తీవ్రతను తట్టుకోలేరని అందుకే వారికి తక్షణమే ఒక్క పూట బడులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు ఈ నెల 15 తేదీ నుండి ఒక పూట బడులు నిర్వహించాలని చెప్పడం జరిగిందని, అదే సందర్భంలో అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలు అతి తక్కువ వయసున్న పిల్లలు ఎందుకు ఒక్క పూట బడులు మంజూరు చేయట్లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బొగ్గు గనుల ప్రాంతం ఎండల తీవ్రత ఈ జిల్లాలో ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే ఎండలు విపరీతంగా కొడుతున్నాయని, పిల్లల పేరెంట్స్ ఎండలు బాగా ఉన్నాయి పిల్లలకి పంపించడం ఇబ్బంది సౌకర్యాలు మీకేంద్రాల్లో లేవు అని పిల్లలు తల్లిదండ్రులు అడుగుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడి కేంద్రాలకు ఒక్క పూట బడులు మంజూరు చేయాలని అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. అంగన్వాడీలకు సమ్మె కాలం ఆమీలను అమలు చేయాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 18వేలు ఇవ్వాలని బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచాలని కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల మార్చి 17,18 రెండు రోజులు కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన దీక్షలు చేపడుతున్నామన్నారు. ఈ రెండు రోజులు జరిగే నిరసన దీక్షలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అప్ గ్రేడ్ టీచర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే. సత్య, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈ వెంకటమ్మ, అంగన్వాడి జిల్లా ఆఫీస్ బేరర్స్ భానుశ్రీ, హేమలత, రాజ్యలక్ష్మి, అచ్చమ్మ, సావిత్రి, రమ్య, శశికళ, పద్మ, కనక పాల్గొన్నారు

# కమీషన్ల కోసమే తప్ప ప్రజలకోసం ప్రభుత్వం పనిచేయడం లేదు

### మధిర కీర్తిని పెంచేలా గత ఎమ్మెల్యేలు పనిచేశారు: జడ్పీ చైర్మన్





**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి11 :** రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ల కోసమే తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఆరోపించారు.ఎర్రుపాలెంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు అదే ప్రజలను మోసం చేస్తుందన్నారు.ఒక్క సంక్షేమ పథకం కూడా పూర్తిగా ఇవ్వకపోగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్షంపైనే ఎదురుదాడికి దిగుతున్నారన్నారు.తాము చేసిన పను లకు15 నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని డిప్యూటీ సీఎం చాంబర్ ముందు కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు.420 హామీలు ఇచ్చి హామీలను గాలికి వదిలేసి పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకొని ప్రజలకోసం పనిచేయా లన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంతత్వరగా వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం లేదన్నారు.అనంతరం మండల పరిధిలోని ఇనగాలి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధువును ఆశీర్వదించారు.సమా వేశంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత,పార్టీ కార్యదర్శి యన్నం శ్రీనివాస రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంక్రాతి కృష్ణరావు,వేమిరెడ్డి బాలరాఘవ రెడ్డి,తిరుపతి రావు,బొర్రా నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు

# ఓసి ముస్లీంలను బీసీ-ఈ జాబితాలో చేర్చాలి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా

### శాసన సభలో ప్రజాప్రతినిధులు చర్చించాలి



**పాల్వంచ మార్చి 11 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ఓసీ ముస్లీంలను బీసీ-ఈ జాబితాలో చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఎండి. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్, డిసెంబర్ లలో రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆద్వర్యంలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు 8, 80, 424(2.48 శాతం) ఓసీ ముస్లీంలుగా గుర్తించటం జరిగిందని, ఈ ముస్లీంలలో సయ్యద్, పఠాన్ లతో పాటు మరో 14 ఉపకులాలకు చెందిన వారున్నారని, వీరిలో దాదాపు 80 శాతం మంది ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లకు దూరమవుతున్నారని, ఈ వర్గాలలో ఉన్న అత్యంత పేద ముస్లీంలను గుర్తించి, బీసీ-ఈ లో స్థానం కల్పించే విధంగా నేటి నుంచి ప్రారంభం కానున్న శాసన సభ సమావేశాలలో ప్రజాప్రతినిధులందరూ చర్చించాలని

# రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### ■ రైతు సంఘాల డిమాండ్



**పాల్వంచ మార్చి 11 నవభూమి ప్రతినిధి:** రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని రైతు సంఘాల డిమాండ్ చేసాయి. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డిమాండ్స్ తో కూడిన మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల అనుబంధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాల క్రితం రైతులకు వ్యతిరేకంగా, బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. రెండు సంవత్సరాల పాటు ఢిల్లీలో అనేక రాష్ట్రాల నుంచి రైతాంగం ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున శాంతియుత నిరసన కార్యక్రమం చేయగా, దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని రాత పూర్వకంగా రైతు సంఘాలకు హామీ ఇచ్చి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేసిందన్నారు. మళ్లీ అదే చట్టాలను అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా చట్టం పేరుతో చిన్న, చిన్న కారు రైతులను వీధిన పడేసే దుర్మార్గమైన చర్యలకు బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో కుట్రకు తేర తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫారస్ ప్రకారంగా రైతాంగానికి అనుకూలంగా వ్యవసాయ చట్టాలను తెచ్చి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీల అనుబంధ రైతు సంఘాల నాయకులు నిమ్మల రాంబాబు, జాటోత్ కృష్ణ, కల్లూరి కిషోర్, గోకినపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, బుర్ర వెంకన్న, బాణోత్ ధర్మ, కొండెబోయిన వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాస్, కోటి నాగేశ్వరరావు, ఏ వెంకటేశ్వర్లు, ముదిగొండ రాంబాబు, ఊకంటి రవి, కోబల్, అజ్మీర బిచ్చ, నకిరేకంటే నాగేశ్వరావు, ఎర్రగొర్ల రామారావు, ఈసం అశోక్, తాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐటీసీ బంధన్ గ్రాడ్యుయేషన్ డే

### ■ పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం, భద్రాచలం

### ■ ఎమ్మెల్యే తెల్లం, ఐటీడీఏ పిఓ రాహుల్






**అశ్వాపురం మార్చి 11 నవభూమి:** బూర్గంపాడు మండలం ఐటిసి కళాభారతి నందు ఐటీసీ – బంధన్ సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు వ్యాపార పరంగా చేయూత నిచ్చి వారికి ఆర్థికంగా, సమాజంలో మంచి గుర్తింపు తేవడం...అందుకు గాను బూర్గంపాడు భద్రాచలం, దుమ్ముగూడెం, అశ్వాపురం మండలాలలో గల అర్హులైన నిరుపేద ఒంటరి మహిళలకు చేయుతను అందిసందుకు గాను నేడు ఐటీసీ కళవేదిక నందు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఐటిసి బంధన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఐటీసీ బంధన్ వారు సహకారం అందించడం వల్లనే ఈ రోజున మేము ఇలా ఉన్నామని, ఐటిసి బంధన్ సంస్థ ద్వారా లబ్ధి పొందిన పలువురు మహిళలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు, ఎమ్మెల్యేలకు, ఐటీడీఏ పీవో కి తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఐటీసీ హెచ్ఆర్, జిఎం శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు, పేదల కు ఆర్థిక సహకారం, విద్యార్థులు కు ఆర్థిక సహకారం అందిస్తున్నామని, ఇంకా గ్రామాల అభివృద్ధికి, పేద విద్యార్థుల అభివృద్ధికి, పేద విద్యార్థుల చదువుల విషయమై సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, ఐటీసీ హెచ్ ఆర్, జిఎం.శ్యామ్ కిరణ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా సి ఎస్ ఆర్ నిధులతో గ్రామాల్లో అభివృద్ధికి ఐటీసీ దోహదపడుతుందన్నారు. గ్రామంలో సిఎస్ఆర్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐటీడీఏ పివో రాహుల్ మాట్లాడుతూ ఐ టి సి స్వచ్ఛంద సంస్థలు ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లుగా వాటికి సంబంధించిన కార్యక్రమానికి తిలకించటానికి రమ్మంటే నేను అంతగా ఊహించలేదు కానీ ఐటీసీ బంధన్ ద్వారా పేద ఒంటరి మహిళలకు ఇంత చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ద్వారా సహకారం అందించటం చాలా బాగుందని, ఐటిసి ఇలాగే మంచి మంచి కార్యక్రమాలు చేయాలని సూచించారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం పినపాక నియోజకవర్గానికి ఎటువంటి అవసరం ఉన్న ఐటీసీ కర్మాగారం యాజమాన్యం అడిగిన వెంటనే కాదనకుండా లేదనకుండా సహకారం చేస్తారని పేర్కొన్నారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐటీసీ యాజమాన్యం ఐటిసి బంధన్ ద్వారా, ఒంటరి మహిళలకు నిరుపేద మహిళలకు సహాయ సహకారాలు అందిస్తూ మహిళలకు చేదోడు వాదోడుగా ఉండడం ఎంతో శు భ పరిణామం అని ఇలాంటి కార్యక్రమాలు ఇంకా వీరు ఈ గిరిజన ప్రాంతాలలో చేస్తూ ముందుకు కొనసాగాలని అదేవిధంగా పేద ప్రజలకు ఐటీసీ యాజమాన్యం సహాయం అందించేందుకు ఎప్పుడూ ముందే ఉంటుందని అలాగే గ్రామాల అభివృద్ధికి వారి వంతు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా ఈ రోజున ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషమని గతంలో కూడా కరోనా సమయంలో గానీ గోదావరి వరదల సమయంలో కానీ పేద ప్రజలను ఆదుకుంటూ నిత్యవసరాలు అందజేయటం భోజన సదుపాయాలు ఏర్పాటు చేయటం ఇలా అనేక రకాలుగా సహకారం అందిస్తూ ప్రజల కు మంచి కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు ఐటిసి యూనిట్ సైలేంద్ర సింగ్, చెంగల్ రావు, ఐటీసీ స్వచ్ఛంద సంస్థ వివిధ శాఖల అధికారులు, పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో పరస్పర సహకారం

**(1 వ పేజీ తరువాయి)** క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ – హైదరాబాద్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతికత, మానవ వనరులపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలను వివరించారు. ఎన్ ఎం డీ సీ సీఎండీ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలు తీర్చడంలో సింగరేణి, ఖనిజ వనరులను జాతికి అందించేందుకు ఎన్ ఎం డీ సీలు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి సహకరించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామన్నారు. రానున్న రోజుల్లో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో సింగరేణి ని సహ భాగస్వామిగా చేసుకునే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. అలాగే జార?ండ్ లో తమకు దక్కిన బొగ్గు బ్లాక్ లోనూ అవసరమైతే సింగరేణి సహకారం తీసుకుంటామన్నారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్లు విశ్వనాథ సురేశ్ (కమర్షియల్), వినయ్ కుమార్ (టెక్నికల్), జయ్ దీప్ దాస్ గుప్తా (ప్రొడక్షన్) ప్రియదర్శిని గడ్డం(పర్సనల్), సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్డీ ఎం సుభానీ, జీఎం (ఫైనాన్స్) సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసి క్యాలెండర్ ఆవిష్కరణ





**బూర్గంపాడు మార్చి 11 నవభూమి:** బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి పి ఎస్ పి డి భద్రాచలం పేపర్ బోర్డు కర్మాగారంలో ఐ ఎన్ టి యు సి నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను యూనిట్ హెడ్ శైలందర్ సింగ్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం 2025 లో కూడా కార్మిక సోదరులందరూ భద్రత పాటిస్తూ కంపెనీ ముందుకు సాగాలని, ఈ సంవత్సరం మన కంపెనీ అభివృద్ధి చెంది 8వ ప్లాంట్ ఇక్కడే మన భద్రాచలంలో త్వరగా ప్రారంభించే విధంగా యూనిట్ హెడ్ శైలందర్ కార్పొరేట్ స్థాయిలో చర్చించాలని కోరుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా జరగబోయే14 వేతనం ఒప్పందం కూడా కార్మికులందరికి ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్, ఐఎన్టియుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొనె రామారావు, యారం పిచ్చిరెడ్డి, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, ఐ ఎన్ టి యు సి కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ గార్ల పట్టణ అధ్యక్షుడుగా నర్సయ్య



**గార్ల, నవభూమి, మార్చి 11:** కాంగ్రెస్ పార్టీ గార్ల పట్టణ కమిటీ అధ్యక్షుడుగా గార్ల కు చెందిన పల్లా నర్సయ్య ను నియమిస్తూ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నియామకపు పత్రాన్ని నర్సయ్య అందించారు. గత శాసన సభ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం నర్సయ్య చేసిన కృషి తో ఈ పదవి ఎంపిక చేశామని, భవిష్యత్తులో గార్ల పట్టణంలో పార్టీ బలోపేతానికి మరింత ప్రయత్నాలు జరపాలని భరత్ చంద్రారెడ్డి ఆదేశించారు. పల్లా నర్సయ్య గార్ల పట్టణ అధ్యక్షుడుగా నియమితుడు కావడం పట్ల ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్ లు అభినందించగా పార్టీ నాయకులు ఎండీ మోయిన్, కత్తుల ప్రశాంత్, పార్టీ సభ్యులు, అనుభంద సంఘాల సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

# బనిగండ్లపాడు తిరునాళ్లలో జూనియర్స్ ఎడ్ల పూటీ పందాలు





**ఎర్రుపాలెం, ఎర్రుపాలెం,మార్చి 11:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి,అక్కమ్మ పేరంటాల రామలింగయ్య స్వామి తిరుణాళ్ళమహోత్సవ సందర్భం గా రెండు రాష్ట్రల స్థాయిలో జూనియర్స్ ఎడ్లబండిపూటి పందాలు మంగళవారం ఉత్సాహబరితంగా జరిగాయి. ఈ పోటీలో 30వేల రూపాయల ప్రథమ బహుమతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరుకు చెందిన శ్రీనివాసరావు ఎద్దులకు దక్కింది. 25 వేల రూపాయల రెండవ బహుమతి బాపట్ల జిల్లా చిన్న గంజాం గ్రామానికి చెందిన ముంగర విజయలక్ష్మి ఎద్దులకు దక్కింది. 20 వేలరూపాయల మూడవ బహుమతి కృష్ణాజిల్లా కొత్తపాలెం గ్రామానికి చెందిన ముత్తి నాని ఎద్దులకు దక్కింది. 17 వేల రూపాయల నాలుగవ బహుమతి బాపట్ల జిల్లా పెద్దపుడి గ్రామానికి చెందిన ఆళ్ల హరికృష్ణ ఎద్దులకు,15వేల రూపాయల ఐదవ బహుమతి బాపట్ల జిల్లా చెరుకు పల్లి గ్రామానికి చెందిన జజిర ఎలమందల గోపాలకృష్ణ ఎద్దులకు,13 వేలరూపాయల ఆరవ బహుమతి బాపట్లకు చెందిన కుమ్మరి చంద్రమ్మ ఎద్దులకు,11 వేల రూపాయల ఏడవ బహుమతి ఏలూరు జిల్లా వెంకటాపురం ఎద్దులకు,9 వేల రూపాయల ఎనిమిదవ బహుమతి కనిగిరి గ్రామానికి చెందిన సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి ఎద్దులకు,8000 వేల రూపాయల తొమ్మిదవ బహుమతి ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి ఎద్దులు గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా గెలుపొందిన రైతులకు స్కాట్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ జీఎం సేల్స్ అండ్ డైరెక్టర్ జే ఉపేందర్,ఆర్ఎం సేల్స్ ఏ సైదులు,సేల్స్ మేనేజర్ ఎస్. నరసింహారెడ్డి చేతుల మీదగా నగదు బహుమతులను అందించారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి టిమ్ కు మెమెంటు,శాలవతో ఘనంగా కమిటీ సభ్యులు,పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని విమర్శించే స్థాయి

- బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు
- కాంగ్రెస్ పార్టీ జోలికివస్తే చర్యకు ప్రతిచర్య తప్పదు
- అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య



**అశ్వాపురం మార్చి 11 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర దళిత ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ని అసభ్య పదజాలం వాడుతూ సిగ్గు లజ్జ ఉందా అనేలా అహంపూరిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య. కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ కారు పార్టీనేనని, భూకుంభకోణాలు, పథకాల పేరిట వందలకోట్ల దోపిడీ, వ్యవసాయ క్షేత్రాలు, ఫార్మహౌజ్ నిర్మాణాలు, విదేశాల్లో విల్లాలు, ఖరీదైన బంగ్లాలు, లిక్కర్ వ్యాపారాలు,
కార్ రేస్ ల కుంభకోణాలు దగ్గర నుంచి కాళేశ్వరం దాకా కమీషన్లు తీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టిన ఘనత మీ దొరల పాలనకే చెందుతుందని, దొరల రాజ్యంపై మమకారం ఉంటే సాగిలపడి పొర్లుదండాలు పెట్టాలిగాని, రూపాయి, రూపాయి పోగేసి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అందిస్తున్న ప్రజా ప్రభుత్వంలోని నాయకులపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం లేక బిజెపితో చీకటి ఒప్పందం పెట్టుకుని బిజెపికి ఊడిగం చేసిన చరిత్ర మీదని, ఆఖరికి మీ పాలనలో గ్రామ సర్పంచులే ఆత్మహత్యలు చేసుకున్న నీచాతినీచమైన రోజులు ప్రజలు మరవలేదని, మీరు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత తమరికి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్క ఎంతో బాధ్యతతో అహర్నిశలు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న విధానాలను చూసి ఓర్చుకోలేకనే అవాకులుచెవాకులు పేలుతున్నావని, నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం ప్రజానీకం మరియు కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని రెట్టింపు సత్కారాలు చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు

# మనీష్ మరణం బాధాకరం: పోతినేని, నున్నా





**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 11:** మండలంలోని బారుగూడెం పంచాయతీ పరిధిలో గల శ్రీ సిటీలో నివాసం ఉంటున్న పిట్టల సుధాకర్-నిర్మల దంపతుల పెద్ద కుమారుడు పిట్టల మనీష్ కుమార్ (31) ఆదివారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు అన్నారు. శ్రీ సిటీ లో మంగళవారం మనీష్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనీష్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మనీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, కల్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, మాదినేని రమేష్, యం. సుబ్బారావు, తుమ్మ విష్ణు, బండారు రమేష్, ముదాం శ్రీనివాసరావు, పిన్నింటి రమ్య, ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు, సంఘం నాయకులు బాణాల రాంబాబు, గుండు మాధవరావు, ఏ. వెంకటేశ్వర్లు, జె. నాగేశ్వరరావు, మహిళ నాయకురాలు పర్వీనా, సీపీఎం ఖమ్మం రూరల్ మండల నాయకులు పీ. మోహన్ రావు, నందిగామ కృష్ణ, జక్కంపూడి కృష్ణ, సీతారాం రెడ్డి, నాగయ్య, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ తదితరులు ఉన్నారు

# మణుగూరు ఎక్స్ లెంట్.. విద్యార్థులు ఎక్స్‌లెంట్

## మండల విద్యశాఖాధికారిణి స్వర్ణ జ్యోతి ఎక్స్ లెంట్ స్టార్ హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్ ఫో - 2025 వేడుకలు












**మణుగూరు మార్చి 11 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లోని ఎక్స్ లెంట్ స్టార్ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ స్థాయిలో ఒకటి నుంచి ఐదు తరగతులు విద్యార్థుల సైన్స్ ఎక్స్ ఫో - 2025 ప్రదర్శన మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ విభాగాల సంబంధించిన దాదాపు 200 సైన్స్ నమూనాలను తయారుచేసి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. సైన్స్, సోషల్, మ్యాథ్స్ విషయాలకు సంబంధించిన నమూనాలను, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ విషయాలకు సంబంధించిన బోధనాభ్యాస పద్ధతులను తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి మండల విద్యాధికారిణి స్వర్ణ జ్యోతి ఈ సైన్స్ ఎక్స్ ఫో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైమరీ లెవెల్ లో ఇంత గొప్పగా సైన్స్ నమూనాలను తయారు చేయటం నేను చూడటం ఇదే మొదటి సారని అన్నారు. పిల్లల యొక్క నమూనాలను వాటికి సంబంధించిన వివరణ విని ఎక్స్ లెంట్ విద్యార్థుల మేధాశక్తిని, వారి ప్రయోగాలు తనకు ఆశ్చర్యం కలిగించాయని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థిని అభినందించారు. పాఠశాల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో ప్రైమరీ తరగతుల నుండి సైన్స్ క్లబ్, సైన్స్ ఎక్స్ ఫో నిర్వహించడం ఆనవాయితీగా ఉంటుందని, ఇలా చిన్న పిల్లల నుండి వారిలో దృఢ సంకల్పం పెంపొందిస్తూ వారిని ఉత్తమంగా తీర్చిదిద్దటం వల్లనే ఈనాడు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎక్స్ లెంట్ పాఠశాల విద్యార్థులు ఎంపిక కాగలుగుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ ఖాదర్ భాష, డైరెక్టరీ యాకూబ్ షరీఫ్, నైయర్, జీనత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# వర్గీకరణపై నోరు మెదపని రాష్ట్ర నాయకులు

- మండల నాయకులు పిల్లి లాలయ్య, శానగా అప్పారావు ఆవేదన



**బూర్గంపాడు మార్చి 11 నవభూమి:** ఒకపక్క ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రయత్నంలో ప్రభుత్వం పావులు కదుపుతుంటే వీటి విషయమై ప్రశ్నించే తత్వం లేని మాల నాయకులపై మండల మాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ టికెట్ ఇస్తే సంకలు గుద్దుకునే ఈ మాల మహా నాయకులు వర్గీకరణ అమలు చేసే ప్రభుత్వాన్ని ఎండ కడతారా లేదా? కులం పేరుతో స్వప్రయోజనం పొందుతారా? వర్గీకరణ జరిగితే మాలలు ఎంతో నష్టపోతారని తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ నోరు మెదపని ఈ నాయకులు మాలలను ఎంత కాలం మోసం చేస్తారు? కులం పేరు చెప్పుకొని జేబులు నింపుకొనే కాలయాపన చేస్తున్న ఈ నాయకులకు మాల నాయకులుగా చెప్పుకునే అర్హత లేదని పిల్లి లాలయ్య అన్నారు. మొరిగే కుక్కకు బిస్కెట్లు వేసినట్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ప్రశ్నించకుండా చేస్తుంటే మాలలను అడ్డుపెట్టుకొని పదవులు పొందుకుంటున్న వీళ్లు నాయకుడిగా ఉండే అర్హత ఏమాత్రం లేదని వెంటనే రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా నాయకులుగా చెప్పుకునే వారు ప్రభుత్వంను ప్రశ్నించకుండా ఉంటే భవిష్యత్తులో వీరు వారి పదవుల నుండి, తొలగిపోవాలని అన్నారు. పిల్లి సుధాకర్ ఇప్పుడు అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వగానే నోరు మూగబోయిందే,

ముడుపులు అందినాయా పదవులు రాగానే వర్గీకరణ గుర్తు కు రాలేదా అని అప్పారావు తెలియజేశారు. మాల జాతికి ఉపయోగపడుని వారు ఎవరైనా వర్గీకరణకు పరోక్షంగా మద్దతు పలికిన వారు ఎవరైనా మాల నాయకుడిగా ఉండే అర్హత లేదని వారు తెలిపారు.

# 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

- వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి
- ప్లాంట్ నిర్మాణానికి బిహెచ్ఇఎల్‌తో ఒప్పందం
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్





**కొత్తగూడెం మార్చి 11 నవభూమి ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమవారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరపున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పీ అండ్ పీ) కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంట్ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు. ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతోపాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ.ఎల్.ఎఫ్.) సాధిస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**రామగిరి మార్చి 11 నవభూమి:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అర్జీ-3 , ఏపిఏ ఏరియాలోని అడ్రియాల గనిలో మల్టి జాబ్ వర్కర్ గా పనిచేస్తున్న తాడబోయిన కుమారస్వామి శ్యామల గార్ల కూతురు జాశ్విక జన్మదినన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోజుల్లో శుభకార్యాలకు హంగు ఆర్భాటాలకు పోకుండా సేవా కార్యక్రమాల వైపు ఆలోచించడం చాలా గొప్ప విషయమని, ఈతరం పిల్లలకు ఆకలి విలువ, కష్టంలో ఉన్న వారికి సేవ చేయడంలో ఉన్న సంతోషం విలువ తెలియాజేయాలి అప్పుడే సమాజంలో వాళ్ళు ఉన్నత పౌరులుగా రూపుదిద్దుకుంటారని తెలిపారు. దీనిని ఆదర్శంగా




తీసుకొని మరింత మంది యువత సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 20 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు



**మోమిన్‌పేట్ మార్చి 11 (నవభూమి ప్రతినిధి)** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. 20 సంవత్సరాల కిందట 2003..04పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం మండల పరిధిలోని ఎంకతల జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుమాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో చిన్నతనములో ఉన్న తీపి జ్ఞాపకాలను ఇప్పటికి గుర్తుండిపోతాయని అన్నారు. నేను కూడా ఈ విద్యార్థులకు చదువు ఉంటే ఎక్కడికైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు అన్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు . చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థి విద్యార్థినీలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి వారి ఉపన్యాసాలను అందరితో పంచుకున్నారు. సుమారు70 మంది విద్యార్థులు కలుసుకోవడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి బ్రహ్మోత్సవాలు



**మోమిన్ పేట్ మార్చి 11. (నవభూమి ప్రతినిధి) –** మోమిన్ పేట మండలం వెల్చాల్ గ్రామంలో గత మూడు రోజులుగా పులి లొంక శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి జాతర మహోత్సవాలు జరిగాయి. అందులో భాగంగా సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం గ్రామంలోని హనుమాన్ మందిరం నుండి రంగురంగుల దీపాలతో భాజా బజంత్రీలు, ఆటా పాటలతో, భజనలు చేస్తూ పోలీసుల బందోబస్తు మధ్య ఊరేగింపుగా పులిలొంక శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి వారి ఆలయం వద్దకు మంగళవారం ఉదయం చేరుకుంది. మంగళవారం నాడు స్వామివారి కళ్యాణం వేద పండితులచే స్వామి వారి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. ఈ కళ్యాణం లో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు పార్టీలకతీతంగా జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పురఃప్రముకులు, పెద్దలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పెరుగు వసంతంతో ఉట్టి కొట్టి జాతర మహోత్సవాలు ముగిసినట్టు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# విద్యా రంగంలో సేవలకు విశ్వ విఖ్యాత గుర్తింపు

- డాక్టర్ మద్దిశెట్టి ఉన్నత సేవలకు గాను
- అరుదైన గౌరవం అంతర్జాతీయ పురస్కారం
- తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సహకారం
- జీసీయస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
- విజన్ నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రశంసా పత్రం




**జూలురుపాడు,మార్చి 11 (నవభూమి ప్రతినిధి)–** మనిషి తను పని చేస్తున్న రంగంలో క్రమశిక్షణ, నిబద్ధత తో కష్టపడి కృషి చేస్తే ప్రపంచం ఎంతలా గుర్తిస్తుంది అనటానికి సజీవ సాక్ష్యం డాక్టర్ మద్దిశెట్టి చక్కని తార్కాణం. ఉపాద్యాయ వృత్తిని చేపట్టి మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగ సేవల లో ఎంతోమందిని ఉన్నతులుగా తీర్చిదిద్దారు.తన సర్వీస్ మొత్తంలో సెలవులు ఉపయోగించటం చాలా తక్కువ.తన జీవితంలో సగ బాగం విద్యా బోధన కు కేటాయించి తన పరిధిలో విద్యార్థుల పురోగతి కోసం ఆయన తపన గుర్తించిన




అధికారులు తొంబయ్యో దశకం నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో మొదలు పెట్టిన ఆయన పురస్కారాల పరుగు పయనం అంతర్జాతీస్థాయికి చేరింది.ఇప్పటికి పదుల సంఖ్యలో అవార్డులు,బంగారు నంది ఉగాది పురస్కారాలు స్వర్ణ కంకణాలు పలు సాహితీ, విద్యా,సాంస్కృతిక సంస్థల చే గుర్తింపబడి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. ఆయనే జూలురుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుల, మండల విద్యా శాఖ అధికారి డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియం లో తెలంగాణ ప్రభుత్వ బాష సాంస్కృతిక శాఖ సౌజన్యం తో జరిగిన కార్య క్రమం లో జీ సీ యస్ వల్లూరి ఫౌండేషన్ విజన్ నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఆధ్వర్యంలో విద్యా రంగంలో ఆయన చేసిన ఉన్నత సేవలను గుర్తించి మద్దిశెట్టి దంపతులను ఘనంగా సత్కరించి బంగారు పతకం తో ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో వరల్డ్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు,గౌరవ సలహా దారులు బసవయ్య గౌడ్,ప్రముఖ సంఖ్యాశాస్త్ర జ్యోతిష్యులు డాక్టర్ దైవజ్ఞ శర్మ,తెలంగాణ ప్రభుత్వ తెలుగు భాషా సాంస్కృతిక శాఖ చైర్మన్ శోభారాణి,ప్రముఖ సినీ గాయకులు రవీంద్రా చారి,వ్యాఖ్యాత కృష్ణవేణి, డాక్టర్ వినీల,మాజీ ఎమ్మెల్యే ఎం వి రత్నం, యజ్ఞశ్రీ,కూచిపూడి నాట్య గురువు డాక్టర్ మధుసూదన్,మల్కాజ్ గిరి కోర్టు జడ్జి పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు ఉప కోట ప్రకటించాలని వినతి

**మంచిర్యాలజిల్లా –నవభూమి ప్రతినిధి–** బీసీ మహిళలకు ఉప కోట ప్రకటించాలని బిసి సంఘ జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో కలక్టరేట్ సూపరిడెంట్ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ జనాభాలో 60% బీసీ జనాభా ఉంటే అందులో సగం బీసీ మహిళలే అయినప్పటికీ మహిళలకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు సముచిత స్థానం దక్కిన దాఖలాలు లేవని మండిపడ్డారు.బీసీ మహిళలకు ఉప కోట ప్రకటించకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే అది కేవలం అగ్రకులాల మహిళా బిల్లుగా భావించవలసి ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ,ఎస్సీ,ఎస్టీ మహిళలకు వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా సమాజం ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి



నాయకులు శాఖ పూరి భీమ్సేన్, అంకం సతీష్, పంపరి వేణుగోపాల్ పాల్గొన్నారు

# ఏసీబీ వలలో మెదక్ మున్సిపల్ అవినీతి ఆర్ఐ

- మ్యుటేషన్ కోసం 20 వేల లంచం డిమాండ్
- 12వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన ఆర్ఐ జానయ్య
- అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఏసీబీ అధికారులు

**మెదక్ ప్రతినిధి నవభూమి :** మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆర్. ఐ గా విధులు నిర్వహిస్తున్న జానయ్య స్థలం మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ వలలో చిక్కాడు వివరాలలోకి వెళితే మెదక్ మున్సిపాలిటీలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న జానయ్య పట్టణానికి చెందిన ఒక ఓపెన్ ప్లాట్ మ్యుటేషన్ కోసం 12వేలు లంచం తీసుకుంటుండ గా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణానికి చెందిన ధర్మగల్ల శివ కుమార్ ఇంటి స్థలాన్ని మ్యుటేషన్ చేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను కోరాడు. దానికి మున్సిపాలిటీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్య రూ.20 వేలు లంచం డిమాండ్ చేశాడు.అందులో



భాగంగా రూ.12 వేల ఒప్పందం కుదిరింది. దింతో బాధితుడు గత నెల 24 న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బ్గళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐ తన ఛాంబర్ లో బాధితుడు నుండి మున్సిపల్ ఆర్ఐ జానయ్య రూ.12 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాట్లు తెలిపారు. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏకకాలంలో జానయ్య స్వస్థలం నల్గొండ సూర్యాపేటలో ఉన్న తన ఇంట్లో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఈ సోదాలో సీఐలు వెంకటేశ్వర్లు, రమేష్ తో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు